మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...


సంపుటి : 8
సంచిక : 68
పేజీలు : 4

శుక్రవారం
26.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## కాళేశ్వరంపై మొదలైన సీబీఐ ఎంక్వైరీ




**టీ మీడియా, సెప్టెంబర్ 25,హైదరాబాద్ బ్యూరో :**

కాళేశ్వరంలో భాగంగా సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రాథమిక విచారణ ప్రారంభించింది సీబీఐ. ప్రాజెక్ట్ లో అవకతవకలు, నిధుల దుర్వి నియోగం, అవినీతి ఆరోపణలపై ప్రాథమిక ఎంక్వైరీ మొదలు పెట్టింది. ఎన్డీఎస్ ఏ రిపోర్ట్, జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ రిపోర్ట్స్ పై ప్రాథమిక దర్యాప్తు చేస్తోంది సీబీఐ. అయితే ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.. ప్రాథమిక దర్యాప్తు తర్వాత సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 1న కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన సంగతి తెలిసిందే.. ఎన్డీఎస్ ఏ రిపోర్ట్ ఆదారంగా సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్ ,అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని రిక్వెస్ట్ చేసింది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో తెలిపింది. కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని లేఖలో తెలిపింది ప్రభుత్వం. డిజైన్, క్వాలిటీ, లోపాలవల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్డీఎస్ఏ రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఎన్డీఎస్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ జరపాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసింది. ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని కోరింది. సీబీఐకి పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. తెలంగాణలో సీబీఐని నిషేదిస్తూ 2022 ఆగస్టు 30న కేసీఆర్ ఇచ్చిన జీవో 51ను రద్దు చేసింది ప్రభుత్వం. తెలంగాణలో సీబీఐని అనుమతిస్తూ జీవో నంబర్ 104ను రిలీజ్ చేసింది. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును అసెంబ్లీలో చర్చించిన ప్రభుత్వం కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ కేంద్రానికి లేఖ రాశారు.

# పోరాడిన వారిపై కేసులు



- నేనే మొదటి బాధితుడిని
- శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు

**టీ మీడియా, సెప్టెంబర్ 25,అమరావతి బ్యూరో:**

శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు.

### పోరాడిన వారిపై కేసులు

ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల ఆరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేశ్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లులో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు అని దుయ్యబట్టారు.నేతలపై దమనకాండ: ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాము నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచే తప్పుకున్నారని చెప్పారు.

### కూటమి ప్రభుత్వంలో ...

గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. "జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు.

### ఫేక్ ప్రచారాలు, సైబర్ నేరాలపై చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. 'పేటీఎం బ్యాచ్' లు పెద్ద ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడ ఉన్నా తీసుకువస్తాం. ఈ వ్యవహారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఈడీ, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు.వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్?లో శంకరయ్య ఉన్నాడు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్?తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు.

### మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ "మహిళలపై నేరాలు గతంతో పోలిస్తే 4.84% తగ్గాయి. వరకట్న మరణాలు 43% తగ్గాయి. మహిళా హత్యలు 15% తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59% తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17% తగ్గాయి. వరకట్న వేధింపులు 25% తగ్గాయి. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు.మహిళలపై నేరం జరిగితే 8-10 నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎక్స్‌పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారగత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వామ్యంపై దాడులు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తులు

- అక్టోబర్ 18 వరకు అప్లై చేసుకోవచ్చు
- రిజర్వేషన్‌లకు కుల ధ్రువీకరణ తప్పనిసరి



**టీ మీడియా, సెప్టెంబర్ 25,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. వచ్చే నెల 23న లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించనున్నారు. రెండు సంవత్సరాల కాలానికి (2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు) అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది.

### కుల ధ్రువీకరణ తప్పనిసరి

నూతన మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుము రూ.3 లక్షలుగా నిర్ధరించారు. క్రితంసారి ఇది రూ.2 లక్షలుగా ఉండేది. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయనివారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. దుకాణాల కేటాయింపులో గౌడ్ సామాజిక వర్గానికి 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈనేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తు దారులకు కుల ధ్రువీకరణ తప్పనిసరి చేశారు.

### లైసెన్స్ రుసుం ఇలా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం విధానాన్ని ఖరారు చేసింది. గతంలో మాదిరిగానే 2011 సంవత్సర జనాభా ప్రాతిపదికన మద్యం దుకాణాలకు రిటైల్‌షాప్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఆర్ఎస్ఈటీ)ని ఖరారు చేశారు. దీన్ని ప్రతీ సంవత్సరం ఆరు విడతల్లో చెల్లించాల్సి ఉంటుంది.

### ఆరు శ్లాబ్‌లు

జనాభా 5,000 లోపు ఉన్న ప్రాంతాలకు రూ.50 లక్షలు, 5,001-50,000 మధ్య ఉంటే రూ.55 లక్షలు, 50,001-1,00,000 మధ్య అయితే రూ.60 లక్షలు, 1,00,001-5,00,000 ఉన్న ప్రాంతాలకు రూ.65 లక్షలు, 5,00,001-20,00,000 ఉంటే రూ.85 లక్షలు, 20 లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.1.1 కోట్లుగా నిర్ణయించారు.

### విక్రయాలు 10 రెట్లు దాటితే 10 శాతం పన్ను :

మద్యం దుకాణం టర్నోవర్ వార్షిక లైసెన్స్ రుసుముకు 10 రెట్లు దాటితే విక్రయాలపై 10 శాతం షాప్ టర్నోవర్ ట్యాక్స్‌ను వసూలు చేస్తారు. స్పెషల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఏటా రూ.5 లక్షలుగా నిర్ణయించారు.

జీహెచ్ఎంసీకి అవతల ఐదు కి.మీ. పరిధిలోని దుకాణాలకు జీహెచ్ఎంసీలోని దుకాణాల లైసెన్స్ రుసుమే ఉంటుంది. ఇదే నియమం తెలంగాణలోని మిగిలిన కార్పొరేషన్లకూ వర్తించనుంది. మున్సిపాలిటీ లేదా సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఈ పరిధిని రెండు కి.మీ.గా నిర్ణయించారు.
తెలంగాణ రాష్ట్రమంతటా దుకాణాలను ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకే తెరిచేందుకు అనుమతి ఇచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రం రాత్రి 11 గంటల వరకు అమ్మకాలు సాగించే వెసులుబాటు కల్పించారు.రూ.5 లక్షలను అదనంగా చెల్లించి వాక్-ఇన్ స్టోర్ తరహాలో మద్యం దుకాణాన్ని నిర్వహించుకునే వెసులుబాటు కల్పించారు.
2,620 దుకాణాల్లో గౌడ సామాజికవర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం,ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.

### ఏపీ వ్యాపారులు దరఖాస్తులు దాఖలు చేస్తారా?

క్రితంసారి మద్యం దుకాణాల కోసం 1,31,490 దరఖాస్తులు వచ్చాయి. వీటి రూపంలోనే రూ.2,629 కోట్లు ఖజానాకు జమ అయ్యాయి. ఈసారి దరఖాస్తు రుసుమును రూ.లక్ష పెంచినా అంతమేర ఆదాయం లభించకపోవచ్చనే చర్చ సాగుతోంది. క్రితంసారి ఏపీ రాష్ట్ర ప్రాంత వ్యాపారులు పెద్ద ఎత్తున దరఖాస్తులు దాఖలు చేశారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యం విధానంలో మార్పులు చేయడంతో అక్కడి వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలో అంతగా ఆసక్తి చూపకపోవచ్చనే ప్రచారం సాగుతోంది.

## ఉత్తరాది రాష్ట్రాలకు సింధూ జలాలు

- 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి ప్రాజెక్టు సిద్ధం
- రూ.4వేల నుంచి రూ.5 వేల కోట్లుగా అంచనా



**టీ మీడియా, సెప్టెంబర్ 25,ఢిల్లీ:**

సింధూ నదీ వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్రం సిద్ధమైంది. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందం నిలిపివేసిన తర్వాత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా ఉత్తరాది రాష్ట్రాల నీటి డిమాండ్‌ను తీర్చేందుకు ఓ భారీ ప్రాజెక్టు చేపట్టేందుకు సిద్ధమైంది. గత శుక్రవారం సీనియర్ మంత్రులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సింధూ నదిని బియాస్ నదితో కలిపే 14 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణానికి సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్ట్ ఇప్పటికే తయారవుతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు రిపోర్టును రూపొందించే బాధ్యతను బహుళజాతి నిర్మాణ సంస్థ %ూ% అండ్ %ు%కి అప్పగించినట్టు తెలుస్తోంది. ఈ రిపోర్టు వచ్చే ఏడాది నాటికి సిద్ధమవుతుందని అంచనా. సింధూ జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు మళ్లించేందుకు ప్రతిపాదిత 113 కిలోమీటర్ల కాలువ నిర్మాణ పనులను కూడా మంత్రుల సమావేశంలో సమీక్షించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ ప్రాజెక్టును సిద్ధం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

సింధూ నదీ జలాల్లో భారత్ తన వాటా సద్వినియోగం చేసుకునేందుకు ఇంటర్-బేసిన్ ఇండస్ వాటర్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్ కింద ఒక భారీ ప్రాజెక్టును రూపొందించారని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ అధికారులు ఉన్నత స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నాయి. 14 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం ఈ ప్రాజెక్టులో అత్యంత సవాలుతో కూడిన అంశంగా తెలుస్తోంది. ఈ టన్నెల్ నిర్మాణానికి పర్వత శిలలపై వివరణాత్మక అధ్యయనం అవసరమని సమాచారం. బలహీనమైన శిలలు ఉన్నట్లయితే, పైపుల ద్వారా టన్నెల్‌ను నిర్మిస్తారు. టన్నెల్ బోరింగ్ మెషిన్లు, రాక్ షీల్డ్ టెక్నాలజీని ఉపయోగించి వేగవంతంగా, సురక్షితంగా నిర్మాణం పూర్తి చేయాలని ప్రతిపాదించారు. ఈ టన్నెల్ జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలోని ఉజ్ మల్టీపర్పస్ ప్రాజెక్టుతో కలుపుతూ రావి నది ఉపనది అయిన ఉజ్ నీటిని బియాస్ బేసిన్‌కు బదిలీ చేస్తుంది. ఈ టన్నెల్ రావి-బియాస్-సట్లెజ్ వ్యవస్థను ఇండస్ బేసిన్‌తో కలుపుతుంది. దీనివల్ల భారత్ తన నీటి వాటాను గరిష్టంగా వినియోగించుకోగలుగుతుంది. ఈ నిర్మాణం 2028 నాటికి పూర్తవుతుందని అంచనాలున్నాయి. దీని వ్యయం దాదాపు 4 నుంచి 5 వేల కోట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ ప్రాజెక్టు రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంతాల్లో ఇందిరా గాంధీ కాలువకు నీటిని మళ్లించడం ద్వారా సాగునీటి సామర్థ్యాన్ని పెంచుతుంది. జమ్మూకశ్మీర్, హరియాణా, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందుతాయి. చీనాబ్ నదిని రావి-బియాస్-సట్లెజ్ వ్యవస్థతో కలిపే కాలువ నిర్మాణం జరుగుతుంది. ఇది రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌కు నీటిని చేరవేస్తుంది. ఈ ప్రాజెక్టు ఢిల్లీ, పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లో తాగునీటి లభ్యతను కూడా మెరుగుపరుస్తుంది. భారత్ తన వాటా నీరు పాకిస్థాన్‌కు ప్రవహించకుండా నిలిపివేసి, దేశ నీటి భద్రతను బలోపేతం చేస్తుంది. ఇది వాతావరణ మార్పులు, మారుతున్న వర్షపాత నమూనాల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు, ఇప్పటికే ఉన్న 13 కాలువ వ్యవస్థలను బలోపేతం చేస్తుంది. అదనంగా, జమ్మూలోని రణబీర్ కాలువ పొడవును 60 కిలోమీటర్ల నుంచి 120 కిలోమీటర్లకు విస్తరించే ప్రణాళికలు కూడా ఉన్నాయి.1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. దాంతో సింధూ నదితో పాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత దీని అమలును భారత్ నిలిపివేసింది. అప్పటి నుంచి ఈ అంశం దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. పాకిస్థాన్‌లో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపై ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభిస్తుంది.

## తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన

- అనవసరంగా రోడ్లపైకి రావొద్దన్న సీఎం
- ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక




**టీ మీడియా, సెప్టెంబర్ 25,హైదరాబాద్ బ్యూరో :**

నేడఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఎల్లుండి ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు చెప్పింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంది. ఆదిలాబాద్?, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. హనుమకొండ, వరంగల్?, మహబూబాబాద్? జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్? హెచ్చరికలు జారీ చేసింది.

### పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్? వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. ఈ వాయుగుండం ఈ నెల 27న దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్? తీరాలను దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అల్పపీడన ప్రభావంతో ఇవాళ, రేపు, ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇవాళ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రేపు, ఎల్లుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడన ప్రభావంతో తెల్లవారుజాము నుంచే ఆకాశం మేఘావృతమై ఉంది.

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

వచ్చే రెండ్రోజులు భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని, వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ట్రాఫిక్ నిలిపివేయాలని అన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని, వేలాడే విద్యుత్ వైర్లను తొలగించి ప్రాణాపాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని, వర్షం కురిసే సమయంలో ప్రజలు అనవసరంగా రోడ్లపైకి రావొద్దని సీఎం సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు.

### నిలిచిన బొగ్గు ఉత్పత్తి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి సింగరేణి ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి సింగరేణి డివిజన్?లోని కాకతీయ ఖని-2,3 ఉపరితల గనుల్లో ఒక షిఫ్ట్? కూడా నడిచే పరిస్థితి లేకపోవడంతో బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వర్షంతో ఉపరితల గనుల క్వారీలన్నీ బురదగా మారిపోయాయి. కోల్ బెంచ్‌ల్లోకి వరద నీరు చేరడంతో బ్లాస్టింగ్ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో బొగ్గు ఉత్పత్తికి సంబంధించిన పనులు నిలిచిపోయాయి. ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపుతోపాటు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలుగుతోంది. అదే విధంగా 16 వేల టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తికి గండి పడింది.గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్త : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి మీద ఉన్న బ్యారేజీల్లో, ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలకళను సంతరించుకున్నాయి. పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం వద్ద నిర్మించిన సుందిళ్ల(పార్వతి) బ్యారేజ్‌కు భారీగా వరద వస్తుంది. పార్వతి బ్యారేజ్?కు వస్తున్న వరద ఇన్‌ఫ్లో 6,50,522 క్యూసెక్కులు, అవుట్? ఫ్లో 6,50,522 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు 74 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# సర్వీస్ నౌ ఏఐ సమ్మిట్‌కు యస్‌బిఐటి విద్యార్థులు

**టీ మీడియా, సెప్టెంబర్ 25 ఖమ్మం:**

ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ హైదరాబాద్లో నిర్వహించిన జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్ లో తమ కళాశాలకు చెందిన సి.యస్.ఈ. విద్యార్థినిలు పాల్గొన్నారని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 5 వేల మంది పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి కేవలం తమ కళాశాల విద్యార్థినిలుకు మాత్రమే ఆహ్వానం అందిందని తెలిపారు. గురువారం హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థినులు వివిధ యాక్టివిటీస్ లో పాల్గొని సంస్థ ప్రతినిధులతో మమేకమైనట్లు తెలిపారు.అమెరికాలోని క్యాలిఫోర్నియా సాంటాక్లారా కేంద్రంగా కలిగిన సర్వీస్ నౌ, ఆటోమేటెడ్ బిజినెస్ వర్క్ ఫ్లోల సృష్టి మరియు నిర్వహణ వ్యవహారాలతో పాటు ఐటి రంగ సర్వీసులను అందిస్తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. గురువారం నిర్వహించిన ఏఐ సమ్మిట్ ద్వారా ఒక రోజు హ్యాకథాన్, ఏఐ జాబ్ సర్చ్, ఏఐ ఏజంట్స్, రెజ్యూమే బిల్డింగ్, ఐటి రంగంపై ఏఐ ప్రభావం వంటి అనేక విషయాల పై సదస్సును నిర్వహించారని, వివిధ దేశాల నుండి, విప్రో, కాగ్నిజెంట్, అసెంచర్ కంపెనీ ప్రతినిధులు, వక్తలు తమ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారని తెలిపారు.ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఏ ఐ వంటి అడ్వాన్స్ ప్రాజెక్ట్ పై సర్వీస్ నౌ ప్రతినిధుల ప్రెజెంటేషన్ తమ విద్యార్థుల ఆలోచనలను మార్చాయని, రానున్న రోజులలో సంస్థ చేపట్టనున్న ప్రాజెక్టులు ఆసక్తిని కలిగించాయని కళాశాల ప్రిన్సిపల్ డాఎం జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి.యస్.ఎ.. సి.ఏ.డి. సర్టిఫికేట్లు పొందిన ఎందరో విద్యార్థులతో ముచ్చటించి తమ పరీక్షా విధానంపై మెళుకువలను విద్యార్థులకు సూచించారని తెలిపారు. అనంతరనం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో అక్టివిటీలతో పాటు హ్యాకథాన్ విజేతలను ప్రకటించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వీస్ నౌ సంస్థ నేషనల్ లీడ్ జి. భాస్కర్, సీనియర్ ప్రోగ్రామ్ స్పెషలిస్ట్ పి. జాషువా, ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ యమ్. రాహుల్, వివిధ దేశాల ప్రతినిధులు, కళాశాల టీ.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






## సంస్థాన వారసుడిని కలిసిన ఎస్పీ

**టీ మీడియా సెప్టెంబర్ 25 వనపర్తి బ్యూరో :**

గురువారం వనపర్తి సంస్థాన వారసుడైన రాజా కృష్ణదేవరావు ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నాగవరం లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు.450సంవత్సరాలకు పైగా సాగిన వనపర్తి సంస్థాన విశేషాలను గూర్చి వారు మాట్లాడుకున్నారు.

సంస్థానాధీశులు తమ పాలనా కాలంలో ప్రజలకు అవసరమైన వ్యవసాయ వాణిజ్య తాగు సాగునీటి సౌకర్యాలు కల్పించడమే గాక సాహిత్య సాంస్కృతిక సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేసిన వివరాలను గుర్తుకు చేసుకున్నారు."సూగూరు సిక్క"పేరున వనపర్తి సంస్థానానికి ప్రత్యేక కరెన్సీని ఏర్పాటు చేసుకొని అది నిజాం రాష్ట్రంలో చెల్లుబాటు అయ్యేలా అనుమతులు ఉండేవని తెలిపారు. వనపర్తి పట్టణ మరియు జిల్లాలోని శాంతి భద్రతల గురించి రాజా కృష్ణదేవరావు ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఏదేని అవసరమైనపుడు తమవంతు సహకారం అందజేస్తామని రాజా వారు ఎస్పీ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, కిరణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మహిళా ఎస్ఐకి సన్మానం

**టీ మీడియా సెప్టెంబరు 25 పెబ్బేరు:**



శ్రీరంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ ఆధ్వర్యంలోఇటీవల శ్రీరంగాపూర్ మండలం కు బదిలీపై వచ్చిన మొదటి మహిళా ఎస్ ఐ కె హిమబిందు ను ఎస్సి పెడరేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఎస్సి పెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మన శ్రీరంగాపూర్ మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ముఖ్యంగా యువతను గంజాయికి బానిసలుగా కాకుండా గంజాయి సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడం ను కోరడం జరిగింది ఎస్ ఐ మేడం స్పందిస్తూ మండలంలో ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటాననిఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అలాగే యువత గంజాయి బారిన పడకుండా చూస్తానని గంజాయికి కొమ్ము కాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్ వనపర్తి జిల్లా ఎస్సి పెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న శ్రీరంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ మహిళా అధ్యక్షురాలు ఈరపాగ కవిత శ్రీరంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ కన్వీనర్ జె లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు ఈరపాగ విజయ్ శ్రీరంగాపూర్ పట్టణ కన్వీనర్ కె చంద్రయ్య,మండల యూత్ కన్వీనర్ బి సంపత్ పట్టణ యూత్ కన్వినర్ వంశీదేవ్ జనంపేట గ్రామ ఉపాధ్యక్షులు ఈరపాగ విజయ్ఎస్సి పెడరేషన్ సభ్యులు కె రంగస్వామి ఈరపాగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

- నాణ్యమైన ఇంధనాన్ని అందించడమే ధ్యేయం

**టీ మీడియా, సెప్టెంబర్ 25 ,వనపర్తి బ్యూరో :**

గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పోలీసు పెట్రోల్ బంక్ ప్రచార గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో నాణ్యత, పరిమాణం ఎక్కడ కూడా తగ్గకుండా ఇందనాన్ని పోలీసు పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డిజిలు 24 గంటలు అందుబాటులో ఉంటుంది కాబట్టి వాహనాలలో నాణ్యమైన, కల్తీ లేని పెట్రోలును లేదా డీజిల్ ను వాడితేనే ఇంజన్ చాలాకాలం నడుస్తుంది. రిపేర్లు తగ్గిపోతాయి, అనవసర ఖర్చులు తగ్గుతాయి, సమయం వృధా కాదు, నాణ్యతాప్రమాణాలను పాటించే డీజిల్, పెట్రోల్ వాహన యజమానులు, రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డి సి డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, సిసిఎస్ సీఐ, రవిపాల్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఆందోళన

- మద్దతు తెలిపిన బీజేపీ మండల శాఖ

**టీ మీడియా, సెప్టెంబర్ 25, అమరచింత:**



అమరచింత పట్టణములో చేనేత కార్మికులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోలేకపోవడమే కాక, బ్యాంకులు ఇతరత సంస్థలు రుణమాఫీ గురించి కార్మికులు వెళ్లి అడగగా బ్యాంక్ యజమాన్యం కొంతమంది అధికార పార్టీ నాయకులు దుర్భాషలాడడమే కాక వారిపై దాడికి కూడా పాల్పడుతున్నారని కార్మికులు వాపోయారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కకముందు రుణమాఫీ ఒక సంతకంతో మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు కార్మికులను అప్పుల పాలు చేసి కుటుంబాలను రోడ్డుపాలు చేసిందని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అమరచింత చేనేత కార్మికులకు మద్దతుగా అమరచింత మండల కమిటీ సభ్యులు అధ్యక్షురాలు డాక్టర్ లావణ్య కార్మికులతో బ్యాంకు ముందు బెటాయించి, ధర్నా చేపట్టారు. అదేవిధంగా కార్మికుల రుణమాఫీని త్వరలో కార్మిక సంఘం నేతలతో నాయకులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమరచింత బిజెపి మండల నాయకులు మరాఠీ అశోక్,క్యామ భాస్కర్,విజయ్ యాదవ్, ఉపాధ్యక్షులు భీమ్సేన్, ప్రధాన కార్యదర్శి వినోద్,దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి,అనిల్ తదితర నాయకులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,సెప్టెంబర్ 25,పెద్దపల్లి:**



లాటరీ పద్దతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు,ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు15%, ఎస్సీలకు 10%,ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు,ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు.జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం.లను,ఎస్సీలకు షాపు నెం.లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు.జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని,ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ %-% రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల,దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి,బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్,ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.



## విజయరామరాజు దశదినకర్మ

- వాళులర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా సెప్టెంబర్ 25 వనపర్తి బ్యూరో :**

హైదరాబాద్ లో వనపర్తి పట్టణానికి చెందిన బాల్య స్నేహితులు, హైకోర్టు న్యాయవాది విజయరామరాజు దశదినకర్మ కు హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. విజయరామరాజు లేనిబాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

## అంగన్ వాడి టీచర్ల అరెస్టు

**టీ మీడియా సెప్టెంబరు 25 పెబ్బేరు :**



అంగన్వాడి టీచర్ల సమస్యలు తీర్చాలని వారి జీతాలు పెంచాలని ప్రీ ప్రైమరీ రద్దు చేయాలని బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ )డ్యూటీ రద్దు చేయాలని వారి సమస్యల పరిష్కారాల కోసం 25 రోజు హైదరాబాద్ ఏవి కాలేజీ నుండి సెక్రటేరియట్ ముందు ధర్నాచేసే కార్యక్రమం వుండగా ధర్నాకు బయలుదేరే అంగన్వాడి టీచర్లను ముందస్తుగా అరెస్టు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది పోలీసులు తెల్లవారుజాము నుండి ఎక్కడి వారిని అక్కడ అంగన్వాడి టీచర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు పలువురు అంగన్వాడీ టీచర్లు తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.



## సింగరేణిలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

- పాల్గొన్న అధికారులు

**టి మీడియా, సెప్టెంబర్ 25, పినపాక ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వచ్ఛోత్సవ్ %-% స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మణుగూరు సింగరేణి ఏజెంట్ ఆఫీస్,పి కె ఓ సి ప్రాంగణంలో ఒక రోజు %-% ఒక గంట %-% ఒక తోడు( ఏక్ దిన్ %-% ఏక్ గంట %-% ఏక్ సాత్ ) శ్రమదాన %డ% పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాంత జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ప్రాంత స్థాయి అధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ,మనం చేసే చిన్నచిన్న శ్రమదానం, పెద్ద మార్పుకు దారి తీస్తుందని,స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన సమాజాన్ని అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు అత్యంత కీలకమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టి జి ఎం బి శ్రీనివాస చారి, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి కే ఓ సి వీరభద్ర రావు , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు , డీజీఎం సివిల్ శివప్రసాద్ , హెచ్ ఓ డి క్వాలిటీ నాగ రమేష్ , ప్రాజెక్ట్ మేనేజర్ సౌరబ్ సుమన్ , ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , డి వై ఎస్ ఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ , ఇతర అధికారులు, పీకే ఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

- కోడి అమరేందర్ యాదవ్

**టి మీడియా, సెప్టెంబర్ 25,పినపాక ప్రతినిధి:**



ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యా రంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, అలవి కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలబడిందన్నారు. , గ్రామపంచాయతీలలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లకి మూడు నెలలుగా జీతాలు రాక అల్లాడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.




## పండిత్ దీన్ దయాళ్ 109వ జయంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 25 ,అమరచింత :**

భారతీయ జనతా పార్టీ అమరచింత మండల శాఖ ఆధ్వర్యంలో అమరచింత పట్టణ స్థానిక బిజెపి కట్ట దగ్గర పండిత్ దీన్ దయాల్ 109 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా శ్రేణులు పండిత్ దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు డా శ్రీమతి మంగ లావణ్య మాట్లాడుతూ ప్రతి పేదవాడికి స్వాతంత్ర ఫలాలు సిద్ధించాలని అంత్యోదయ మానవతావాద సిద్ధాంత రూపకర్త పండిత్ దీన్ దయాళ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు . ఏకాత్మక మానవతావాద అంత్యోదయ ఆయన లక్ష్యాలని ఆయన అడుగుజాడలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తలు ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు భీమ్సేన్ , ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,భాజపా సీనియర్ నాయకులు మరాటి అశోక్, క్యామ భాస్కర్, ముష్టి విజయ్, నరసింహులు గౌడ్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, రాకేష్ శెట్టి, ఒగ్గు పాండు, స్వాగత్ నరసింహ, గొల్ల శ్రీనివాస్ యాదవ్, తిరుమల సత్యనారాయణ, అజంత తిరుమలేష్, మేరువ అనిల్, మంగ అనిల్, శాక వెంకటేష్ నామాల రవి, ,ప్రశాంత్ ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్సీలో ప్రత్యేక మానసిక వైద్య శిబిరం

**టీ మీడియా, సెప్టెంబరు 25, ముదిగొండ :**



ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక మానసిక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ శిరీష రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు అందజేశారు. అలాగే మానసిక వ్యాధులపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అంకం అరుణాదేవి, ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సిఎచ్ఓ మధుసుధనరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద తదితరులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు మానసిక ఆరోగ్యంపై సేవలు అందించడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వైద్యులు పేర్కొన్నారు.



## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేకం

**టీ మీడియా సెప్టెంబరు 25 పెబ్బేరు**

గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ కాలనీకి సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం నుండి రూ.2కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినందుకుగాను పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ ఆవరణలో గురువారం పండుగ వాతావరణం నెలకొంది సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటాలకు డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు అనంతరం కాలనీ ప్రజలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీ అభివృద్ధికి కృషి చేసినందుకు కాలనీ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాల గ్రామంలో యూరియా పంపిణీ

**టీ మీడియా సెప్టెంబరు 25 పెబ్బేరు :**



గురువారంశ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలో యూరియా కొరత ఉన్నందున ప్రత్యేక శ్రద్ధతో శ్రీహరి రాజు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో చర్చించి నాగరాల గ్రామానికి యూరియా పంపడం వల్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మెగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజుకు పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి కి నాగరాల గ్రామ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డికి నాగరాల గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆ సైకోని కలిసేందుకు వెళ్లలేదు

## అసెంబ్లీలో బాలకృష్ణ ఫైర్

**టీ మీడియా, సెప్టెంబర్ 25,అమరావతి బ్యూరో:**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ సీఎం జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానంపై బాలకృష్ణ స్పష్టమైన స్పందన ఇచ్చారు.

**సినీ ప్రముఖుల అవమానం**
అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలవడానికి ఇష్టపడలేదు. చివరికి చిరంజీవి గట్టిగా అడిగాకే ఆయన కలిశారు" అని వ్యాఖ్యానించారు.
అభ్యంతరం వ్యక్తం చేసిన నందమూరి బాలకృష్ణ
ఈ వ్యాఖ్యలకు బాలకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరు. నిజానికి ఆ సైకో గాడిని కలవడానికి నాకు కూడా ఆహ్వానం వచ్చింది. కానీ నేను వెళ్లలేదు. చిరంజీవికి అవమానం



జరిగిందనేది మాత్రం వాస్తవమే" అని అన్నారు.

**తన అనుభవం పంచుకున్న బాలకృష్ణ**
నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ "ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్?మెంట్? కార్పొరేషన్‌లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో "ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు.

**అసెంబ్లీలో చర్చ హాట్ టాపిక్**
ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన ప్రముఖుల గౌరవం దెబ్బతిన్న విషయం గురించి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఆయన ముక్కుసూటి తనాన్ని, నిజాయితీగా వ్యవహరించే స్వభావాన్ని మరోసారి చూపించాయి. మరోవైపు, సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు.
మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది. దీనిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు "చిరంజీవికి అవమానం జరగడం వాస్తవమే" అన్న వాక్యం సభలో హాట్ టాపిక్‌గా మారింది. తనకీ ఆహ్వానం ఉన్నప్పటికీ వెళ్లలేదని స్పష్టం చేయడంతో పాటు, భవిష్యత్తులో సినీ ప్రముఖుల గౌరవం కాపాడటానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన పరోక్షంగా స్పష్టం చేసినట్లైంది.



## మాస్ క్లీనింగ్ కార్యక్రమం

**టీ మీడియా, సెప్టెంబర్ 25, మేడ్చల్:**
స్వచ్ఛత హీ సేన కార్యక్రమంలో భాగంగా దొమ్మర పోచంపల్లి లోని చింతలకుంట చెరువు వద్ద మాస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టినారు, ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, చెరువులు కుంటలు వద్ద చెత్త పడవేయొద్దని, సింగిల్ ప్లాస్టిక్ వాడవద్దని, అలా సింగల్ ప్లాస్టిక్ ఇస్ వాడిని వారి పైన ప్లాస్టిక్ బ్యాన్ చట్టం ప్రకారం వారి పైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు, చెత్తను బయటపడవేయొద్దని అలా వేసిన వారిపైన సీసీ టీవీ నిఘా ఉంటుంది, అలా వేసిన వారిపైన జరిమానా గాని, జైలు శిక్ష ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ఎన్ నగేష్ బాబు ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ సుభాష్,ఆర్ పి వార్డ్ ఆఫీసర్స్, ఆర్ పిలు, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## వార్షికోత్సవంలో పాల్గొన్న గుబ్బల లక్ష్మీనారాయణ

**టీ మీడియా, సెప్టెంబర్ 25, మేడ్చల్:**
సుభాష్‌నగర్ డివిజన్‌లో శ్రీ దుర్గాభవాని మహిళా మండలి ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతాం. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని




కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు పద్మావతి, కృష్ణవేణి రెడ్డిలను గుబ్బల లక్ష్మీనారాయణ అభినందించారు. కార్యక్రమంలో ప్రసన్న, లక్ష్మి, సంధ్య, సరిత, నిర్మల, సాయి, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మంజూరు

- **ప్రత్యేక దృష్టి సారించిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా సెప్టెంబర్ 25 వనపర్తి బ్యూరో :**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను




దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు జారీ చేసింది. ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నాయిత్వరలోనే రిజర్వేషన్స్ ప్రాతిపాదికన ఈ మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికి, జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి గారికి, జూపల్లి కృష్ణారావు కి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాణిజ్య పంటపై గడ్డి మందు పిచికారి

- **భూతగాదాల నేపథ్యం**

**టి మీడియా, సెప్టెంబర్ 25,పినపాక ప్రతినిధి:**
భూ తగాదాల నేపథ్యంలో జమాయిల్ మొక్కలపై ప్రత్యర్థి గడ్డి మందు పిచికారి చేయగా పంట నాశనమైన ఘటన అశ్వాపురం మండలంలోని జగ్గారంలో చోటు చేసుకుంది. గోపాలపురంకు చెందిన జమలపూడి వెంకటేశ్వరరావు అనే రైతు జగ్గారం కు చెందిన మాదినేని రాంబాబు



అనే రైతు వద్ద సర్వే నెంబర్ 400/300/176లో ఎకరం భూమి 18 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటున్నాడు. భూమి18 సంవత్సరాల నుంచి జమలపూడి వెంకటేశ్వరరావు స్వాధీనంలోనే ఉంది. రెండేళ్ల నుండి మాదినేని సుబ్బారావు జోక్యం చేసుకుంటూ, ఎకరం భూమి మా అన్నదమ్ముల వాటా అని, అందులో అర ఎకరం నా భూమి ఉందని గొడవ పడుతున్నాడు. జమలపూడి వెంకటేశ్వరరావు వేసిన పంటలను ప్రతి ఏటా ధ్వంసం చేస్తున్నాడు. జమలపూడి వెంకటేశ్వరరావు పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నాడు. పైగా హైకోర్టు నుండి కూడా భూమి కొన్న వ్యక్తి హక్కుదారుడుగా పట్టాదారు పాసుబుక్కును చూపిస్తూ అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల చుట్టూ తిరుగుతున్నాడు. ఇప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. 3నెలలు క్రితం జమాయిల్ మొక్కలు వేశాడు. పచ్చగా ఉన్న మొక్కలు బుధవారం రాత్రి గడ్డి మందు కొట్టి ధ్వంసం చేశారని



జమలపూడి వెంకటేశ్వరరావు చేనులో విలపిస్తూ ఆరోపించాడు. భూ సమస్యను పరిష్కరించి పంట ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

## జియం కార్యాలయం నందు బతుకమ్మ సంబరాలు

**టీ మీడియా,సెప్టెంబర్ 25,రామగుండం ప్రతినిధి:**
బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఆర్జీ.1 ఏరియా జియం కార్యాలయం నందు గురువారం సాయంత్రం బతుకమ్మ సంబురాలు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.జి.1 ఏరియా జిఎం.డి.లలిత్ కుమార్ ఆర్టీ.1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్,హాజరై కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించడము జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ...ఎప్పుడు విధి నిర్వహణలో బిజీగా ఉంటున్న ఉద్యోగులు పండుగల యందు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో రక రకాల పూలతో బతుకమ్మలు పేర్చి సంబురాలు చేసుకోవడం వారి మానసిక ఉల్లాసానికి భక్తీ భావానికి తెలంగాణ సంస్కృతిలో భాగంగా పూవులనే దేవతలుగా తీరొక్క పూవులను బతుకమ్మలుగా పేర్చి 9 రోజులు పూజించే గొప్ప సంస్కృతి మన దేశానిదని ఇట్టి సంస్కృతి సంప్రదాయల గురించి నేటితరం వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలియజేసారు. అనంతరం జియం కార్యలయ ప్రాంగణములో జరిగిన బతుకమ్మ వేడుకలలో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో కోలాటములతో మహిళా ఉద్యోగులు

# 'నా చొరవ వల్లే టికెట్ల ధర పెంపు

- **బాలకృష్ణ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి**

**టీ మీడియా, సెప్టెంబర్ 25,హైదరాబాద్ బ్యూరో :**
హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారాయి. సినీ పరిశ్రమకు సంబంధించిన విషయాలపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తాను అప్పట్లో చేసిన ప్రయత్నాలు, తన పాత్రపై వ్యంగ్యంగా మాట్లాడినందుకు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబర్ 25న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడిన అంశంపై నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ మాట్లాడారు. బాలకృష్ణ మాటల్లో చిరంజీవి పేరు ప్రస్తావనకు వచ్చింది. అసెంబ్లీ వేదికగా బాలకృష్ణ మాట్లాడుతూ "కామినేని శ్రీనివాస్ చెప్పినట్లు చిరంజీవి గట్టిగా అడిగితే అప్పుడు ఈయన వచ్చాడు అన్నది అబద్ధం. గట్టిగా ఎవడు అడగలేదు అక్కడ" అంటూ అన్నారు. అదే విధంగా ఒకింత వ్యంగ్యంగా వచ్చేలా కామెంట్స్? చేశారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి క్లారిటీ ఇస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

**బాలకృష్ణ వ్యాఖ్యలపై స్పందన**
బాలకృష్ణ నా గురించి వ్యంగ్యంగా మాట్లాడిన వీడియోను టీవీ ఛానల్‌లో చూశాను. నా ప్రస్తావన వచ్చిందని, నేను ప్రజలకు ఒక వివరణ ఇవ్వడం సమంజసం అనిపించింది" అని చిరంజీవి ప్రారంభించారు. "జగన్ ప్రభుత్వ కాలంలో సినిమా టికెట్ల ధరల



పెంపు గురించి పలువురు సినీ పరిశ్రమ తరఫున నా చొరవ కోరారు. కొందరు నిర్మాతలు, దర్శకులు, ఫిలింఛాంబర్ ప్రతినిధులు నన్ను సంప్రదించి, ముఖ్యమంత్రిని కలవమని అభ్యర్థించారు. వారి విన్నపం మేరకు నేను చర్యలు చేపట్టాను" అన్నారు.

**బాలకృష్ణను కలిసేందుకు చేసిన ప్రయత్నాలు**
సినిమా పరిశ్రమ తరఫున సీఎం జగన్‌ను కలిసే ముందు బాలకృష్ణను సంప్రదించాలని అనుకున్నాను. అందుకే ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించాను. కానీ ఆయన అందుబాటులోకి రాలేదు. ఆ తర్వాత జెమిని కిరణ్‌కి బాధ్యత ఇచ్చి, ఆయనను బాలకృష్ణను కలవమని చెప్పాను. మూడు సార్లు యత్నించినా కలవలేకపోయారు" అని వివరించారు.

**జగన్‌తో భేటీ వివరాలు**
తర్వాత నేను, ఆర్. నారాయణమూర్తితో పాటు కొందరు సినీ ప్రముఖులు కలిసి సీఎం జగన్‌ను కలిశాం. అక్కడ జరిగిన భేటీకి హాజరైన వారందరూ సాక్ష్యమే. నేను స్వయంగా సినీ పరిశ్రమ సమస్యలను వివరించాను. మా అభ్యర్థనకు స్పందిస్తూ ప్రభుత్వం చివరికి టికెట్ల ధరల పెంపునకు అంగీకరించింది" అని చిరంజీవి గుర్తు చేశారు.

**సినిమాలకు లాభం చేకూర్చిన చొరవ**
నా చొరవతోనే ఆ సమయంలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు లాభం చేకూరింది. ఆ నిర్ణయం వల్ల మీ సినిమా వీరసింహారెడ్డి, అదే విధంగా నా మూవీ వాల్తేరు వీరయ్య వంటి సినిమాలు కూడా టికెట్ల ధరల పెంపుతో లాభం పొందాయి. ఈ చర్య పూర్తిగా సినీ పరిశ్రమ అభ్యున్నతికి సంబంధించినది మాత్రమే" అని చిరంజీవి స్పష్టం చేశారు.

**తన వ్యక్తిత్వం గురించి**
నేను సీఎంతోనైనా, సామాన్యుడితోనైనా ఎప్పుడూ గౌరవంగా మాట్లాడుతాను. గౌరవం ఇచ్చిపుచ్చుకోవడమే నా నడవడి. అందుకే ఈ విషయంపై వాస్తవం ప్రజలకు తెలియజేయడం అవసరమని భావించాను" అని ఆయన చిరంజీవి పేర్కొన్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్నందున, నేరుగా మాట్లాడే అవకాశం లేకపోవడంతో ప్రకటన రూపంలో తన వివరణను ఇస్తున్నానని చిరంజీవి తెలిపారు. తాను చేసిన కృషి వల్లే టికెట్ ధరల సమస్య పరిష్కారమైందని మరోసారి గుర్తు చేశారు.
మొత్తంగా బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి స్పందనతో రాజకీయ, సినీ వర్గాల్లో చర్చలు మళ్లీ వేడెక్కాయి. టికెట్ల ధరల పెంపులో తన పాత్రను వివరించి, వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం తగదని పరోక్షంగా బాలకృష్ణకు గుర్తు చేశారు. సినీ పరిశ్రమ ప్రయోజనాల కోసం చేసిన తన కృషి, ప్రభుత్వాన్ని ఒప్పించడంలో తన పాత్రను స్పష్టం చేశారు.

# నేనున్నాను అని..

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**టీ మీడియా, సెప్టెంబర్ 25,ఖమ్మం:**
బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఖమ్మం అసెంబ్లీ, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించిన నామ పదవి వున్నా లేకున్నా మీకు నేనున్నాను అనే భరోసా కల్పించారు. అందులో భాగంగా కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తో కలిసి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు. తర్వాత సింగరేణి మండలం సీతారాంపురం వాసి మన్నేటి జనార్ధన్ మృతి చెందారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ రాపర్తి నగర్‌లోని ఆయన కుమారుడు మన్నేటి నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి తండ్రి మృతి పట్ల నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బెల్లంకొండ శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, మాటి రవి, కే ప్రమోద్, వై బాలాజీ, సంపత్, ఎస్ కృష్ణ కే పూర్ణ, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఖమ్మం మమత రోడ్ ఇటీవల మృతి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు దొంగల కోటయ్య స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుమారుడు, సీపీఎం పార్టీ ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం కోటయ్య చేసిన సేవలను, తన సిద్ధాంతం పట్ల ఆయన చూపిన కట్టుబాటును నామ కొనియాడారు. నామ తో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, బాణాల వెంకటేశ్వర్లు, వాకదాని కోటేశ్వరరావు, భూక్య జ్యోతి, చిత్తారు ఇందుమతి, సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు,కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్వనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత సింగరేణి విశ్రాంతి ఉద్యోగి గడిపూడి సుధాకర్ భార్య జమున రాణి మృతి పట్ల గొల్లగూడెం రోడ్‌లోని వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా ఐదవ డివిజన్‌లో టీడీపీ సీనియర్ నాయకుడు కోయ శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు కోలేటి రాధాకృష్ణ, తొట్టె కొమరయ్య, పంతంగి వెంకటేశ్వర్లు, కొండపర్తి వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, యల్లంపల్లి హనుమంతరావు, పైడిపల్లి మహేష్ బిల్లగిరి వెంకటేశ్వర్లు, పెంట్యాల వెంకయ్య పాల్గొన్నారు. అనంతరం రఘునాథపాలెం క్రాస్ రోడ్ ప్రగతి ప్రైడ్ అపార్ట్‌మెంట్ వాసి సిరిపురపు వెంకటనరసయ్య మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు.






## భద్రమ్మ దశదిన కర్మలో మాజీ ఎంపీ నామ

**టీ మీడియా, సెప్టెంబర్ 25,కూసుమంచి :**
మండలం, గోపాలరావుపేట లో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

## శభాష్ జీడిమెట్ల పోలీసులు



**టీ మీడియా, సెప్టెంబర్ 25, మేడ్చల్:**
బుధవారం రాత్రి ఓ జి చిత్రం బెనిఫిట్స్ తో సందర్భంగా టెక్నికల్ సమస్య వల్ల భుజంగా థియేటర్లో సినిమా ప్రారంభమైన పది నిమిషాలకే ఆగిపోవడం వల్ల విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు అక్కడికి వెంటనే చేరుకొని దాదాపు 1400 మంది అభిమానులు ఆ థియేటర్లో ఉన్నారు వారందరినీ కన్విన్స్ చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి తొక్కిసలాట జరగకుండా చూసి వారందరినీ ఒంటిగంట 30 నిమిషాలకు మళ్ళీ ప్రత్యేకమైన షో వేసి వారికి టికెట్స్ లో వారందరికీ సినిమా చూపించినందుకు సినిమా థియేటర్ యాజమాన్యం అలాగే పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ వారు గురువారం రోజు జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ అలాగే డిఐ కనకయ్యను అభినందిస్తూ సన్మానించారు.

## వాహనదారులకు అవగాహన కల్పించిన సీఐ

**టీ మీడియా, సెప్టెంబర్ 25 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోనీ కొత్తకోట వై జంక్షన్ దగ్గర ఆత్మకూరు సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ గారు వారి సిబ్బంది ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రయాణికులకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన మీటింగ్ ఏర్పాటు చేశారు. మీటింగులో ప్రయాణికులు వాహనదారులకు ఈ క్రింది సూచనలు చేస్తూఆటోల లో పరిమితి నుంచి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, ప్రయాణికులు కూడా ఆటోలో పరిమితి నుంచి ప్రాయనించరాదని,వాహనదారులు తప్పనిసరిగా డాక్యుమెంట్స్హెల్మెట్ ధరించాలి. త్రిబుల్ రైడింగ్ చేయరాదని



తాగి వాహనాన్ని నడపరాదనిమైనర్లు అనగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపద్దని,ఇన్సూరెన్స్ నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలనిట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ అండ్ రైడింగ్,శబ్ద కాలుష్యాన్ని చేసే సైలెన్సర్లు,బైక్ రెసింగ్ మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సత్యం , సురేందర్,శ్రీహరి,మోహన్ పాల్గొన్నారు.